

TELTEL/2021/81472

# ప్రభ

దినపత్రిక

ప్రజ శ్రేయస్సే - ప్రభ లక్ష్యం

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా ప్రభ దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

ప్రభ సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9642555562

ఎడిటర్ -భైరోజు కిషోర్ చారి | తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి - 4 | సంచిక- 140 | శుక్రవారం | 18-7-2025 | పేజీలు- 8 | వెల రూ. 5



## బలూచి లిబరేషన్ దాడులు

- వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి
- రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం

**ఇస్లామాబాద్ జులై-17- ప్రభ**

బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా..

-మిగతా 2 లో



# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే

## ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా

- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సీఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహా సీఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు కాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సీబీఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బీజేపీ
- తన సవాల్ కేసీఆర్ కే తప్ప కేటీఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ ,జులై-17- ప్రభ**

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు.

-మిగతా 2 లో



## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

**హైదరాబాద్,జులై-17- ప్రభ**

హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

-మిగతా 2 లో



## బీహార్‌లో నితీష్ ఉచిత వల

- 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్

**పాట్నా,**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటం తో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ పాలాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ పాలాంట్లకు అయ్యే ఖర్చును

-మిగతా 2 లో

## కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు

- ఈ నెల 24 న విచారణకు రావాలని సిట్ నోటీసు జారీ

హైదరాబాద్


ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్



-మిగతా 2 లో

## ఉపాధి హామీ లో దక్షిణాదిలో ఏపీ ఆదర్శం

**ఎక్స్ వేదికగా వెల్లడించిన పవన్ కళ్యాణ్**



**అమరావతి,**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన తన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

-మిగతా 2 లో



## రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు

- బీఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కేటీఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్**

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది,

-మిగతా 2 లో

## రష్యాతో ఇంధన ఒప్పందం చేసుకుంటాం

- ఆంక్షలు విధించడానికి మీరెవరూ!



**న్యూఢిల్లీ ,**

రష్యాతో ఇంధన ఒప్పందంపై అభ్యంతరాలు తెలుపుతూ నాటో చీఫ్ మార్క్ రుట్టే చేసిన వ్యాఖ్యలపై భారత్ మండిపడింది. రష్యాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునే దేశాలపై వంద శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని హెచ్చరించడాన్ని భారత విదేశాంగ మీడియా ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తప్పుబట్టారు. ద్వంద్వ ప్రమాణాలను పాటించడం సరికాదని గురువారం పశ్చిమా దేశాలను జైస్వాల్ హెచ్చరించారు.నాటో చీఫ్ వ్యాఖ్యలను.. ప్రస్తుతం నెలకొన్న పరిణామాలను నిశితంగా

-మిగతా 2 లో

# నాపై డ్రగ్స్ కేసు నమోదైందా?



## దమ్ముంటే ఆధారాలు బయటపెట్టు..

- కనీసం అణువంత రుజువైనా ఉన్నదా?
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

**హైదరాబాద్**

చిట్‌చాట్ పేరుతో రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు, ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మీడియా చిట్‌చాట్ పేరుతో నాపైన, ఇతరులపైన విషయం చిమ్మడం ఇదే మొదటిసారి కాదు. కేవలం ముఖ్యమంత్రి కార్యాలయానికి గౌరవం ఇచ్చి ఇప్పటివరకు సంయమనం పాటించాను అని కేటీఆర్ తెలిపారు.డ్రగ్స్ కేసులో నాపై విచారణ జరుగుతుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకి ఆధారం ఏమిటో

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ వాళ్లు బీసీ ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారు

- బీసీ ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు



- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్**

బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు

-మిగతా 2 లో

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే

(మొదటి తరువాయి)

ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్ఛంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# రష్యాతో ఇంధన ఒప్పందం చేసుకుంటాం



(మొదటి తరువాయి)

గమినిస్తున్నాం. అయితే.. నేను మరోసారి చెబుతున్నా మా దేశ ప్రజల ఇంధన అవసరాలే మాకు తొలి ప్రధాన్యం. అందుకని ప్రపంచ పరిస్థితులను బట్టి మార్కెట్లో అందుబాటులో ఉన్న వనరులను ఎంచుకుంటాం. ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం సరికాదని హెచ్చరిస్తున్నాం' అని జైస్వాల్ తెలిపారు. ఉక్రెయిన్‌తో రష్యా శాంతి చర్చలకు సిద్ధం కాకుంటే ఆ దేశ ప్రధాన వ్యాపార భాగస్వాములైన భారత్, బ్రెజిల్ చైనాలపై ట్రేడ్ టారిఫ్స్ తప్పవని నాటో చీఫ్ మార్క్ రుట్టే హెచ్చరించారు. అమెరికా సెనేటర్లతో సమావేశమైన తర్వాత ఆయన ఆంక్షల ప్రకటన చేయడం గమనార్హం. జూలై తొలి వారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం రష్యాతో ఆయిల్ ఒప్పందం చేసుకునే దేశాలపై వంద శాతం సెకండరీ టారిఫ్ భారం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ఉక్రెయిన్‌తో 50 రోజుల్లో శాంతి ఒప్పందం చేసుకోకుంటే తమ ఆగ్రహానికి బలికావాల్సి వస్తుందని ట్రంప్ మాస్కోకు అల్టిమేటం జారీ చేశారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు



(మొదటి తరువాయి)

మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి. విలేకరుల ఫోన్ ట్యాప్ చేస్తున్నారా. నా తో విలేకరులు మాట్లాడేది ఎలా తెలుస్తుందని అన్నారు.

# నాపై డ్రగ్స్ కేసు నమోదైందా?

(మొదటి తరువాయి)

చెప్పాలి. నాపైన ఏమైనా కేసు నమోదైందా? కనీసం అణువంత రుజువైనా ఉన్నదా? ముఖ్యమంత్రికి దమ్ముంటే దొంగ చాటుగా చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసురుతున్నాను. లేకుంటే తాను చేసింది చౌకబారు, చిల్లర వ్యాఖ్యలు అని ఒప్పుకోవాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నాతో ముఖాముఖి చర్చకు వచ్చే దమ్ములేక ఢిల్లీ వరకు ప్రయాణం చేసి మరీ రేవంత్ రెడ్డి నాపై బురద జల్లుతున్నాడు. కేవలం చట్టం పరిధి నుంచి న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకోవడానికే ముఖ్యమంత్రి చిట్‌చాట్‌ల పేరుతో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నాడు. పిరికి దద్దమ్మలా చిట్‌చాట్‌ల పేరుతో నా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాడు. వీటన్నింటినీ ఇకపై సహించేది లేదు.. రేవంత్ రెడ్డి చేసిన అసత్యపూరిత, దురుద్దేశపూర్వక నిందలకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. రేవంత్ తాను చేసిన నిరాధార ఆరోపణలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే పర్యావసనాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని కేటీఆర్ హెచ్చరించారు.

## బీఆర్ఎస్ వాళ్లు బీసీ ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారు

(మొదటి తరువాయి)

టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు.

# బలూచి లిబరేషన్ దాడులు

(మొదటి తరువాయి)

పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

(మొదటి తరువాయి)

ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు

(మొదటి తరువాయి)

వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# ఉపాధి హామీ లో దక్షిణాదిలో ఏపీ ఆదర్శం

(మొదటి తరువాయి)



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాయని వెల్లడించారు. ఇక, ఉపాధి ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతుండటంతో, రాష్ట్రంలోని గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అధికారుల పని తీరును ఎప్పటికప్పుడు సోషల్ ఆడిట్ ద్వారా సమీక్షిస్తూ, నాణ్యతా తనిఖీలు, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం వల్ల ఇతర రాష్ట్రాల అధికారులు కూడా ఆంధ్రప్రదేశ్ పని తీరును మెచ్చుకుంటు-న్నారని పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# రైతు రుణమాఫీ దీక్ష కరపత్రాలు ఆవిష్కరణ

**-షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి**



**హైదరాబాద్ జులై 17,ప్రభ:**
సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ జులై 25 వా తేదీన కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ పాల్వంచ లో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే రైతు రుణమాఫీ దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి నేడు మాఫీ చేయకుండా ప్రజలను మోసం చేయడం అన్యాయం అవుతుందని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత రైతులను విస్మరించటం విశ్వాస ఘాతకమే అవుతుందని అన్నారు, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పొట్టేడు కష్టాలతో ఆర్థిక భారంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు అయినా ప్రభుత్వం ఎలాంటి కనికరం చూపించకపోవడం బాధాకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు రైతులకు అనేక రకాల హామీలతో వరాల వర్షం కురిపించింది రైతు రుణమాఫీ విషయంలో అమలు జరిగాయా అంటే నేతి బీరకాయలో నెయ్యి చందంగా తయారైందని ఈ క్రమంలోనే అప్పులు తీరక గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ గాని అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్న విషాద సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం అయినా ప్రభుత్వ అధికారుల లో గాని ప్రజా ప్రతినిధులైన మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలలో గాని ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరం, హామీలు ఇవ్వడమే కాదు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు షరతులు లేకుండా రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో రైతు రుణమాఫీ దీక్ష తర్వాత సేవాలాల్ సేన ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమ కార్యచరణలు తీసుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, హతిరం నాయక్, లావుడియా రమేష్ నాయక్, బోడ రవి నాయక్, లావుడియా చరణ్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# 23న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు పిలుపు**




**హైదరాబాద్ జులై 17,ప్రభ :**
ఈనెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, జరిగే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య స్మారక భవన్లో ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు ,ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యా శాఖ మంత్రి లేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని మరిచారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ల ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలేజీ హాస్టల్లకు సొంత భావనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓ లు నియమించాలని డిమాండ్ చేశారు.. పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేయాలని అన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ ,పిడిఎస్యూ జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు సుశ్మాంత్, విజయ్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రఫిక్ సైన్స్ లో జాతీయ గౌరవం

**-జేఎన్టీయూహెచ్కు 'బెస్ట్ యూనివర్సిటీ (నేషనల్) అవార్డు ',**
**-డా. తాటిపర్తి విజయలక్ష్మికు ఫాకల్టీ ఫెలో అవార్డు**





**కూకట్ పల్లి జులై 17,ప్రభ:**
జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ( జేఎన్టీయూహెచ్ )కు భూస్థితిగత విజ్ఞాన (జాస్పటిల్ సైన్స్) రంగంలో దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన గౌరవం లభించింది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖకు అనుబంధంగా పనిచేస్తున్న ఐఐటీ బొంబాయి-ఫాస్సీ గిస్ ప్రాజెక్టు తరఫున, జేఎన్టీయూహెచ్ కు 'బెస్ట్ యూనివర్సిటీ నేషనల్ Award' ను ఈ రోజు (జూలై 17, 2025) IIT Bombay లో జరిగిన ఓపెన్ సోర్స్ గిస్ డే 2025 (ఎడిషన్ II) కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ అవార్డును జేఎన్టీయూహెచ్ తరఫున విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి గారు స్వీకరించారు. అదే వేదికపై, సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్, యూనివర్సిటీ College అఫ్ ఇంజనీరింగ్, Science & టెక్నాలజీ విభాగానికి చెందిన డా. తాటిపర్తి విజయలక్ష్మి గారికి 'నేషనల్ జాస్పటిల్ ఫాకల్టీ Fellow (జ్యూరీ) అవార్డు ' ను ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ రెండు అవార్డులను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ ఛైర్మన్ శ్రీ. కిరణ్ కుమార్ స్వయంగా ప్రదానం చేశారు. కార్యక్రమ వేదికపై డా. మోహమ్మద్ కాసిం ఖాన్ (నేషనల్ కోఆర్డినేటర్, ఫాస్సీ గిస్), ప్రొఫెసర్ కనన్ మౌద్గల్య (ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, ఫాస్సీ ప్రాజెక్టు), ప్రొఫెసర్ పెన్నన్ చినసామీ (కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, ఫాస్సీ గిస్) సైతం హాజరై హార్ధికంగా అభినందించారు. జేఎన్టీయూహెచ్ భూస్థితిగత విజ్ఞాన రంగంలో విద్య, పరిశోధన మరియు సామాజిక అన్వయితలో చేస్తూ వస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ప్రత్యేకించి ఫాస్సీ గిస్ కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయం చురుకైన పాత్ర పోషించడం ఈ గౌరవానికి దారితీసింది. డా. తాటిపర్తి విజయలక్ష్మి విద్యార్థులలో జాస్పటిల్ సైన్స్ పట్ల ఆసక్తి పెంచడంలో, పరిశోధనలో వినూత్న దృక్పథాలను అమలు చేయడంలో, భౌగోళిక అవగాహనను సమాజంలో విస్తరించడంలో విశేష కృషి చేస్తున్నారు. ఈ పురస్కారాలు జేఎన్టీయూహెచ్ శాస్త్రీయ ఘనతను దేశవ్యాప్తంగా వెలుగులోకి తెచ్చాయి.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ జులై 17,ప్రభ:**
పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్) ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ శ్రీనివాస్ నగర్ వాసులు కొట్ర కళావతి కి -రూ . 21,500/-, కె .సింధు గారికి - రూ . 37,500/- సి ఎం ఆర్ ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ కమిషన్ మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కి వినతి.




**కూకట్ పల్లి జులై 17,ప్రభ:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలా పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేలతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ పి ల్ విశ్వేశ్వరరావు కి, బాలల హక్కుల పరిరక్షణా కమీషను మెంబర్లు బి వచన్ కుమార్,ఎం చందన ,కె వందన గౌడ్, ప్రేమలత అగర్వాల్ కి కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్ రూపుమాపడంలో రాష్ట్ర అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్రను పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ సభ్యులు పి ఎల్ ప్రవీణ్ కుమార్,ఎన్ సాయి కృష్ణ,V సంతోష్,జి జనీష్, మైతి, పూజ పాల్గొన్నారు .

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్ పల్లి జులై 17,ప్రభ:**
బోనాల జాతర సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్లో బోనాల ఉత్సవాలకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తో కలిసి పాల్గొన్న టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు, టెంపుల్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, మహిళ నాయకురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయం
# సింహ ద్వారం ప్రారంభం



**కూకట్ పల్లి జులై 17,ప్రభ:** సంగీత్ నగర్ దాతలు దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. గురువారం మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడంమాసం బోనాల పండుగ సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ టూరిజం సంస్కృతిక శాఖ సలహాదారులు

-దరువు అంజన్న



**కుత్బుల్లాపూర్ జులై 17,ప్రభ:** గాజులరామారం మల్లారెడ్డి నగర్ -1 లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతరకు మల్లారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వై. పద్మగిరి, ప్రధాన కార్యదర్శి, డి సికిందర్ రావు, ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మల్లారెడ్డి నగర్ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు ఎన్ ఓంకార్ రెడ్డి, సి. శివరాజ్, హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, తెలంగాణ సాయి, ఏ వి రావు, రమేష్, నారాయణ్ణయుడు, రవిచంద్ర, పెంటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కల్వకుంట్ల కవితల వ్యవహారం..
# స్వేచ్ఛ, సమానత్వం, మహిళా గౌరవం మధ్య సన్నాహక యుద్ధం

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్- 9440595494

తెలంగాణ రాజకీయ యవనిక పై అనునిత్య ఉత్సాహ భరిత పరిణామాల్లో తీన్మార్ మల్లన్న, కల్వకుంట్ల కవిత మధ్య చోటుచేసుకున్న వివాదం ప్రస్తుత రాజకీయ ప్రాతినిధ్యం, వ్యక్తిగత విమర్శల హద్దులు, మహిళా గౌరవ పరిరక్షణ, బీసీల రాజకీయం వంటి అనేక సమస్యలపై గంభీర చర్చను దారి తీసింది. ఈ సంఘటన రాజకీయ రంగస్థలంపై వ్యక్తిగత విమర్శలపైనా, ప్రజాస్వామిక విలువలపైనా కొత్తగా ప్రశ్నలు వేస్తూ, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించేలా నిలిచింది. ఇదే సమయంలో, రాజకీయ సంస్కృతి ఎలా మారి పోతున్నదీ, విమర్శలకు, ప్రతి స్పందనకు, రాజకీయం లో భిన్న అర్థాలు ఎలా ఇమిడి పోతున్నాయో వివరించే ఒక ప్రతీకాత్మక ఘట్టంగా మారింది. తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని కుదిపేసిన ఇటీవలి సంఘటన తీన్మార్ మల్లన్న - కల్వకుంట్ల కవిత మధ్య జరిగిన వివాదం. ఇది కేవలం రెండు వ్యక్తుల మధ్య మాటల తాత్త్విక పోరుగా కాదు, రాజకీయ సంస్కృతిలో ఏమి సమంజసమో, ఏమి అనుచితమో అన్న ఆలోచనలపై భిన్న స్వరాలు బహిర్గత మవుతున్న సంఘటన. ఈ ఘర్షణ వెనుక ఉన్న సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలు నేటి భారత ప్రజాస్వామ్య వ్యవస్థను పరిపక్వత వైపు తీసుకెళ్లాలంటే ఎలా ఆలోచించాలో సూచిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నగా ప్రసిద్ధుడైన చింతపండు నవీన్, పాత్రికేయ వృత్తి నుంచి రాజకీయ రంగంలోకి వచ్చినవారు. యూట్యూబ్ మీడియా ద్వారా బహిరంగంగా, తీవ్రంగా అధికార పార్టీపై విమర్శలు చేస్తూ విశేష గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన మల్లన్న, బీసీలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని నిత్యం వాదిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేతగా చలామణి అవుతున్నారు.

మరోవైపు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుమార్తెగా కాకుండా, తెలంగాణ జగృతి వ్యవస్థాపకురాలిగా, బలమైన మహిళా నేతగా ఆవిర్భవించారు. ఆమె సామాజిక ఉద్యమాల ద్వారా ముఖ్యంగా యువత, మహిళలు, బీసీలలో మద్దతు కూడగట్టారు. ఇటీవలి కాలంలో తన తండ్రి భారాస అధినేత కేసీఆర్ కు వ్యక్తిగత లేఖ రాసి, అది బహిర్గతమై, వివాదాలకు నెలవై, పార్టీకి అంటీ అంట నట్టుగా వ్యవహరిస్తున్నారు. జూలై 10, 2025న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కవిత ఆనందం వ్యక్తం చేస్తూ పలు సభల ద్వారా ప్రజల్ని ఉద్దేశించగా, మల్లన్న దానికి తీవ్రంగా స్పందించారు. ఆమెను అగౌరవ పరిచే అంశాలు లేవనెత్తే వ్యాఖ్యలు చేశారు. ఇది తాము అసభ్యంగా భావించామని ప్రకటించిన కవిత, ఆమె మద్దతుదారులు తీవ్రంగా స్పందించారు. వెంటనే మల్లన్న హైదరాబాదులో ఉన్న తన మీడియా కార్యాలయం పై జరిగిన దాడి ద్వారా ఈ వివాదం మరింత వేడెక్కింది. జూలై 13న జరిగిన దాడిలో




కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మల్లన్న మీడియా ఆఫీస్ పై విరుచుకుపడి ఆఫీస్ లోని పరికరాలను ధ్వంసం చేయడం, సిబ్బందిని బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దాడిలో ఉన్నవారిలో కొంతమంది తెలంగాణ జగృతి కార్యకర్తలుగా గుర్తించ బడ్డారు. ఈ దాడికి బదులుగా మల్లన్న మీడియా సిబ్బంది గాలిలో కాల్పులు జరిపారు. మల్లన్న దీనిపై స్పందిస్తూ, "ఇది కేవలం ఒక వ్యక్తిపై కాదు, స్వేచ్ఛా భావ ప్రకటనపై దాడి. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య" అని తీవ్రంగా ఖండించారు. కవిత ఈ వ్యాఖ్యలపై లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తూ, మల్లన్న అనుచిత వ్యాఖ్యలు మహిళా గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, వ్యక్తిగత వేధింపుగా భావించాల్సిన అంశమని పేర్కొన్నారు. మహిళా నాయకురాలిని లైంగిక సంకేతాలతో, నకిలీ బీసీగా ప్రజల్లో చూపేందుకు ప్రయత్నించడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. తనపై విమర్శలు చేయడం తమకు కొత్తకాదన్నా, అవి వ్యక్తిగత స్థాయికి దిగజారితే, చట్టపరంగా ఎదుర్కోవాల్సిందేనని హితవు పలికారు. మల్లన్నను కౌన్సిల్ పదవి నుండి తొలగించాలని కోరారు. అలాగే మల్లన్న కూడా తన భావాలను పేర్కొంటూ, కౌన్సిల్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తూ, కవిత ఎమ్మెల్యే పదవి రద్దు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన రాజకీయంగా పలు వర్గాలకు ప్రభావం చూపింది. బీఆర్ఎస్ పార్టీకి ఇది బీసీ వర్గాల్లోని తమ సానుభూతిని మరింత గట్టిపరిచే అవకాశం అయితే, కాంగ్రెస్ పార్టీకి మల్లన్న వ్యాఖ్యల వల్ల ఇబ్బంది ఎదురైంది. మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ గతంలో సస్పెన్షన్ విధించిన నేపథ్యంలో, ఇప్పుడు ఆయన్ని పూర్తిగా అండగా నిలబడలేక పోయింది. అయితే వారి తరపున మద్దతుగా నిలిచిన నాయకులు, విమర్శకులు లేకపోలేదు. మల్లన్న విమర్శలను న్యాయమైనవిగా పరిగణిస్తూ, తనకు పత్రికా స్వాతంత్ర్యం ఉంది, తన మాటలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించబడ్డాయని వాదించారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతలు, మల్లన్న వ్యాఖ్యలను పబ్లిక్ గా తప్పు పట్టారు. ఈ సంఘటనపై ప్రజల స్పందన రెండు వైపులా విభజితమైంది. కొందరు మల్లన్న వ్యాఖ్యలను అసభ్యంగా పరిగణించి ఖండించగా, మరికొందరు



అది స్వేచ్ఛా భావ ప్రకటనగా భావించారు. మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేయడం, సమాజంలో మహిళా నాయకత్వాన్ని అణచి వేయాలనే ప్రయత్నంగా భావించిన వారు ఉన్నారు. అదే సమయంలో, ఒక వర్గం హక్కుల విషయం కోసం పోరాడే వ్యక్తిగా తన గళం ఎత్తిన నేతపై భౌతిక దాడి జరగడాన్ని ప్రజాస్వామ్యానికి ముప్పుగా భావించిన వారు కూడా ఉన్నారు. ఈ సంఘటన రాజకీయ వ్యవస్థలో వ్యక్తిగత విమర్శల అనుచిత సంప్రదాయ ప్రవాహానికి ఎక్కడ అడ్డు కట్ట వేయాలో, స్వేచ్ఛా భావ ప్రకటనకు పరిమితులు ఏమిటో అనే విషయాలను సమాజానికి గుర్తుచేసింది. విమర్శలు రాజకీయంగా ఉన్నా, అవి వ్యక్తిత్వ హీనంగా మారినప్పుడే సమస్య ఉత్పన్నమవుతుంది. అదే విధంగా, ఒక వ్యక్తి వ్యాఖ్యలకు సమాధానంగా భౌతిక దాడులు జరగడం ప్రజాస్వామిక విలువలకు పూర్తిగా విరుద్ధం. ఇది స్వేచ్ఛను అణిచి వేయడానికి ప్రయత్నించడమే కాదు, ప్రజల గౌరవాన్ని కూడా తుడిచి పెట్టే ప్రయత్నంగా భావించ బడుతోంది. ఈ ఘటన నేపథ్యంలో రాజకీయ సంస్కృతిలో నానాటికీ పెరుగుతున్న అవాంఛిత, అసందర్భ, అనుచిత వ్యవహార శైలిను నియంత్రించాల్సిన అవసరాన్ని గుర్తించాలి. మహిళా గౌరవం రక్షణను రాజకీయంగా వాడుకోవడం కాదు, వ్యక్తిగత విమర్శలు స్వేచ్ఛ అనే పేరుతో సమర్థించ కూడదు. విమర్శలు చేసే హక్కు మనకు ఉందంటే, ఆ విమర్శల భాష, విధానం కూడా సమాజాన్ని గౌరవించేలా ఉండాలి. అదే విధంగా, దాడులకు దిగడాన్ని సమర్థించడమూ క్షమించ దగినది కాదు. నాయకులు వ్యక్తిగతంగా ఎంత బలంగా ఉన్నా, ప్రజాస్వామ్యంలో న్యాయ వాదనలే ఆయుధాలుగా మారాలి. మనవంటి ప్రజాస్వామిక దేశంలో సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలి. అసహనం, భయం, నిందల వల్ల ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. ఈ సంఘటన కేవలం మల్లన్న కవితల మధ్య మాటల యుద్ధం మాత్రమే కాదు. ఇది రాజకీయ సమూహాల మధ్య అభిప్రాయ భిన్నతల, సమాజంలో మహిళా నేతల పాత్ర, బీసీల వాదనల గౌరవం, విమర్శల స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువల మధ్య ముడిపడి ఉన్న సమాజమేనని గుర్తుచేస్తుంది. ఈ సంఘటనను పాఠంగా తీసుకుని, రాజకీయ నాయకులు, మీడియా, ప్రజలు స్వేచ్ఛను బాధ్యతగా వాడుకోవాలి. ఎందుకంటే, గౌరవంతో కూడిన విమర్శలే ప్రజాస్వామిక సమాజానికి నిలువెత్తు అద్దం. నైతిక విలువలతో కూడిన భావ ప్రకటనలు ప్రజల విశ్వాసాన్ని పొందే మార్గాలు.

# కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా

## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జులై 17,ప్రభ:** జీడిమెట్ల 132 డివిజన్ జీడిమెట్ల గ్రామానికి చెందిన కడియం లావణ్య తండ్రి కడియం వెంకట నర్సింహా రావు (28) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2.00 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఈరోజు చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, కాలే నగేష్, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కాలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేష్మ క్లీనిక్ వీధి నీటి సమస్య తీరే వరకు పోరాడుతా మహ్మద్ రఫీ



**కుత్బుల్లాపూర్ జులై 17,ప్రభ :** చింతల్ 128 డివిజన్ రోడ మిస్త్రీ నగర్ ఎ లో నీటి సరఫరా సమయంలో వస్తానని నిన్న ఇచ్చిన మాట ప్రకారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ సమీర్ లైన్ మెన్ గంగాధర్ తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ నీటి సమస్యను పరిశీలించారు వెంటనే ఈ వీధి లైన్ 300ఎం ఎం లైన్ తో జంక్షన్ ఏర్పాటు చెయ్యాలి అని అధికారులకు సూచించారు అప్పటివరకు ట్యాంకర్ లద్వారా నీరు సరఫరా చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బస్వరాజుగారు,నసీర్ భాయ్,సుల్తానా బేగం, ఖాసీం భాయ్,అబ్దుల్ కరీం,ఖలీల్ భాయ్,మజీద్ భాయ్,నయీమ్ భాయ్, షబ్బీర్ భాయ్,తహర్ భాయ్,నిజాం భాయ్,సలుద్దీన్ భాయ్,ఇంతియాజ్ భాయ్,ఇఫ్తేకర్ భాయ్,యూసఫ్ భాయ్ , మూసా భాయ్,నజీర్ భాయ్,శామీమ్ బేగం,శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ హెచ్ సెలూన్ షాప్ ప్రారంబం



**శేరిలింగంపల్లి జులై 17,ప్రభ:** క్రాంతి వనం కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ షాప్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ గారు, శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హెచ్ సెలూన్ షాప్ అధినేత రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, శశాంక్,రజినీకాంత్ రెడ్డి,ఎల్లం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆషాడ మాస సందర్భంగా కూకట్పల్లి గ్రామంలో గల శ్రీ సప్తమాత్రిక సహిత శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లో జరిగిన బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు. ఈ కార్యక్రమంలో రామాలయం మాజీ చైర్మన్ తులసి రావు అశోక్ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు చిత్రసీమ బామ్మ నిర్మలమ్మ

జూలై 18...నిర్మలమ్మ జయంతి
రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

వృద్ధ పాత్రలలో జీవం పోసిన నిర్మలమ్మ తెలియని తెలుగు సినీ ప్రేక్షకులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో.. సినిమాల్లో ఆమెను చూడగానే మమతానురాగాలకు ప్రతిరూపమైన తల్లిగా, అమ్మమ్మగా, బామ్మగా, ఇంటికి పెద్ద దిక్కుగా, అందరికీ ఆత్మీయురాలిగా అనిపిస్తుంది. నిర్మలమైన, కరుణతో నిండిన స్త్రీమూర్తి ఆమెలో కనిపిస్తుంది. అలాంటి అరుదైన విశిష్టతను చేకూర్చుకున్న నటీమణి నిర్మలమ్మ. 1920, జూలై 18న గంగయ్య, కోటమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జన్మించారు. నిర్మల నటించిన తొలి నాటకం ప్రేమలీల', పద హారేళ్ల వయసులో నిర్మల అభిరుచికి తగ్గట్టుగా సక్కుబాయి' నాటకంలో నటించే అవకాశం వచ్చింది. తర్వాత పలు నాటకాల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొంద గలిగింది. రంగస్థలం మీద కేవలం నటించడమే కాకుండా శాస్త్రీయ సంగీతాన్ని సైతం రాగయుక్తంగా ఆలపించేవారు. 'ఆకలి' నాటకంలో బిచ్చగత్తె పాత్రను సహజశైలిలో ధరించినందుకు తన కళ్లు చెమ్మగిల్లాయని ప్రముఖ హిందీ నటుడు పృథ్వీ, రాజ్ కపూర్ సభాముఖంగా ఆశీర్వదించడం మరిచి పోలేని మధురాను భూతిగా నిర్మల జ్ఞప్తికి తెచ్చుకునే వారు. అలాగే విశ్వనాథ సత్యనారాయణ 'వేయిపడగ' నాటకంలో గిరిజ పాత్ర అపూర్వంగా ధరించావని అభినందించారాయన. రంగస్థలం నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రంలోను, అనేక నాటకసంస్థల్లోను, సొంతంగా ఏర్పాటు చేసిన ఉదయిని అండ్ రాఘవ కేంద్రంద్వారా నిర్మల పలు నాటకాలను ప్రదర్శించారు. వాటిలో 'ఆకలి', 'ఆత్మవంచన', 'కరువు రోజులు 'చింతామణి', 'కన్యాశుల్కం', 'ఏకవీర', 'వేయిపడగలు' ఎన్నో ఉన్నాయి. రంగస్థలం మీద ఆకాశవాణి లోను ఆమెతో నటించిన వారిలో రామచంద్ర కాశ్యప్, కె.వి.ఎస్.కర్మ, రామన్న పంతులు, కె.విశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులందరు ఉన్నారు. ఇక 1948లో జరిగింది. ప్రతిభ సంస్థ ఘంటసాల బల రామయ్య స్వీయ



దర్శకత్వంలో 'నిర్మించిన 'గరుడ గర్వభంగం' చిత్రంతో ఆమె తొలి సారి కెమెరా ముందు నిల్చున్నారు. అప్పుడు ఆ చిత్రానికి లభించిన పారితోషికం 500రూపాయలు. ఆమె తొలి చిత్రం నుంచి వెనుతిరిగింది లేనే లేదు. సినీనటి నిర్మలమ్మ తెలుగు చిత్రసీమలో బామ్మ పాత్రలకు ప్రాణం పోసిన సహజనటి. నిర్మలమ్మ వందలాది తెలుగు చిత్రాలలో నటించారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనేక పాత్రలలో నటించిన ఆమె సహజ నటిగా గుర్తింపు పొందారు. నిర్మలమ్మ అసలు పేరు రాజమణి. 1920, జూలై 18న గంగయ్య, కోటమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా లోని మచిలీపట్నంలో జన్మించారు. చిన్ననాటి నుంచి నాటకాలంటే ఆమెకు ప్రాణం. ఆదే ఆమె సినీరంగ ప్రవేశానికి ద్వారాలు తెరిచింది. 1943లో తన పదహారేళ్ల వయసులో గరుడ గర్వభంగం సినిమాలో చెలికత్తె పాత్రలో తొలిసారి నటించారు. ఆ తరువాత సుమారు వెయ్యి సినిమాల్లో నటించారు. మూడు తరాలకు చెందిన నటులతో ఆమె నటించిన రికార్డు ఉంది. తన కన్నా పెద్దవారైన నాటి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, యస్వీ రంగారావు ల నుంచి నేటి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ వరకు ఎందరో హీరోలకు బామ్మగా, అమ్మగా నటించారు. నిర్మలమ్మకు పందొమ్మిదేళ్ళ వయసులో జీవీ కృష్ణారావుతో వివాహం జరిగింది. ఈయన ప్రొడక్షన్ మేనేజర్ గా పని చేసేవాడు. ఆమె దత్త పుత్రిక పేరు కవిత. అల్లుడు డి.యస్. ప్రసాద్. కాకినాడలో కరువు రోజులు అనే నాటకం చూసిన అలనాటి బాలీవుడ్ నటుడు పృధ్వీరాజ్ కపూర్ నిర్మలమ్మను గొప్ప నటివవుతావని చెప్పాడు. ఈ సంఘటనను నిర్మలమ్మ చాలా సందర్భాల్లో గుర్తు



చేసుకునేది. నిర్మలమ్మ ఆడపెత్తనంలో హీరోయిన్ గా చేయాల్సింది. కానీ అది కుదర్లేదు. తర్వాత ఆమె గరుడ గర్వభంగంలో హీరోయిన్ గా చేసింది కానీ అంతగా ప్రాచుర్యం పొందలేదు. కానీ ఆమెకు నటిగా పేరు తెచ్చింది మాత్రం మనుషులు మారాలి అనే చిత్రం. ఆ సినిమా శతదినోత్సవాలకు వెళ్ళిన హిందీ నటుడు ప్రాణ్. నువ్వు శోభన్ బాబుకే అమ్మ కాదు. భారత్ కీ మా! అని అన్నాడు. అప్పట్లో ఆయనతో నాలుగు ముక్కలు హిందీలో మాట్లాడలేక పోయానని ఆమె విచారిస్తుండేది. ఏక వీర నాటకంలో గిరిక పాత్రను వేసిన నిర్మలమ్మను చూసిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... "పిచ్చిమొద్దూ! నీలో ఇంత నటన ఉందని అనుకోలేదు" అంటే అమాయకంగా నవ్విందట నిర్మలమ్మ. శంకరాభరణం, యమగోల, పదహారేళ్ల వయసు, మావిచిగురు, గ్యాంగ్ లీడర్, శుభసంకల్పం, ఆపద్బాం ధవుడు, స్వాతిముత్యం తదితర చిత్రాల్లో వయసు మీద పడినా ఓపికతో నటించిన ఆమె అనంతరం ఆరోగ్య కారణాలతో నటన విరమించు కున్నారు. స్నేహం కోసం చిత్రం తరువాత ఆమె దాదాపు నటించటం మానేశారు. ఎస్వీ కృష్ణారెడ్డి బలవంతం మీద ఆమెను చివరి చిత్రం ప్రేమకు ఆహ్వానంలో నటించడానికి ఒప్పించాడు. మయూరి, సీతారామరాజు సినిమాలకు నంది అవార్డులను అందుకున్నారు. "షూటింగ్ విరామ సమయంలో మమ్మల్ని తల్లిలా ఆదరించేది. అందకూ మేమందరం ఆమెను ఆప్యాయంగా నిర్మలమ్మ (నిర్మలంఅమ్మ) అని పిలుచుకునే వాళ్ళం". అని అక్కినేని నాగేశ్వరరావు తరుచుగా చెప్పేవారు. ఆరోగ్యం విషమించి హైదరాబాదులో 19 ఫిబ్రవరి, 2009 రోజున మృతిచెందారు.

## ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి జులై 17,ప్రభ :** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్ మతియు సాండి స్పోర్ట్స్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఫ్యాషన్ స్టోర్ మంచి బిజినెస్ జరుపుకొని దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, మహేష్. ఆకాష్. శివప్రసాద్ కుంచెల. వల్లేపు మోసెస్. అజయ్. శివ గంగాధర్. రంజిత్. పుష్పందర్. చక్రి. నాని. మైపాల్ రెడ్డి. మనోజ్. శ్రీకాంత్. జయంత్. చిన్న. జోయల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 75 కోట్లతో గడిసింగాపూర్ రంగారెడ్డిపల్లి డబల్ రోడ్డు పనులను ప్రారంభించిన

-పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**దోమ మండలం ,జులై 17,ప్రభ :** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామం వద్ద గడిసింగాపూర్ రంగారెడ్డిపల్లి డబల్ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో 2014లో నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు సింగిల్ రోడ్డును ఇప్పుడు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని ఇప్పుడు 75 కోట్లతో డబుల్ రోడ్డు పనులను గడిసింగాపూర్ నుండి రంగారెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గానికి హామ్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరుగుతుందని పరిగి నియోజకవర్గానికి ప్రధాన రహదారులు అయినటువంటి పరిగి,షాద్నగర్,వికారాబాద్ రోడ్లను 4 లేన్ల రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని రాబోయే కాలంలో ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని తెలిపారు. పరిగి నియోజకవర్గం నుండి శంషాబాద్



ఎయిర్ పోర్ట్ రోడ్డును మంజూరు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని అప్పా జంక్షన్ వరకు రోడ్లను మంజూరు అయి కొన్ని కేసులు ఉండడం వల్ల పనులు ఆగి ఉన్నాయని త్వరలో వాటిని పరిష్కరించి రోడ్డు పనులను ప్రారంభిస్తాం అని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 లక్షల ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు, 500 కే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు , రైతు భరోసా, రైతు రుణమాఫీ మరియు రేషన్ కార్డులు 5143 మందికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో నిర్మాణ దశల్లో ఉందని రాబోయే నెల రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మంచి వైద్యం విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ కుమార్,మహిళ సమైక్య అధ్యక్షురాలు అనసూజమ్మ, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,శాంత్ కుమార్,బద్రి,డీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య, బాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు శేఖర్,కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్,రవి నాయక్,చందర్,గురు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ చేసిన న్యాయవాది ప్రతాప్ గౌడ్



**దోమ మండలం,జులై 17,ప్రభ** దోమ మండల పరిధిలోని పాలెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్, శ్రీజ దంపతుల కుమారుడు వేదాన్ష్ గౌడ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా పాలెపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు గాను వాటర్ బాటిల్స్ అందించామన్నారు. ఎదుటి వారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిదని అందుకే తమ వంతుగా 60 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించామన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం సంతోషకరమని పాఠశాల హెచ్ఎం రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, నర్సిములు గ్రామస్తులు లక్ష్మయ్య, ప్రవీణ్, మణికంఠ, చందు, మహేష్, నాగరిగారి నర్సిములు, వెంకటేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయం చేసే రైతుల కోసం సూక్ష్మ సేద్యం పరికరాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ,జులై 17,ప్రభ :** దేవరకొండ పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ సూక్ష్మ సేద్యం పరికరాలు పైపులు స్ప్రింకల్స్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొని 18 మంది లబ్ధిదారులకు 18 సూక్ష్మ సేద్యం పరికరాలను ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో భాగంగా వ్యవసాయం వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే పైపులు స్ప్రింకల్లను ప్రభుత్వం వ్యవసాయదారులకు అందించడం మంచి శుభ పరిణామనీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను మాపి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయదారులకు సన్న వడ్ల రకం కు క్వింటాలకు రూ. 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులకు ప్రోత్సహించింది అన్నారు. అదే కాకుండా భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే తొమ్మిది రోజులలో 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో రైతు భరోసాను జమ చేయడం ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీపీ లు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన టి సంగీత

**మాడుగులపల్లి/ నల్గొండ/ జులై 17,ప్రభ :** ఈరోజు మాడుగుల పల్లి మండలం ఎంపీడీవో గా టి సంగీత గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పుష్పంగిచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలరోని ప్రజలకు ప్రతి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేస్తూ నా పరిధిలో ప్రజలకు న్యాయం చేస్తానని అన్నారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.



## రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏనుగు నరసింహ రెడ్డి



**మహబూబ్నగర్,జులై 17,ప్రభ :**
మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఏనుగు నరసింహ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.జూన్ 30 న రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్.మోహన్ రావు పదవీ విరమణ చెందడం తో స్పెషల్ కలెక్టర్(LA)మధు సూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు,సెక్షన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు

## వినియోగదారులకు నాణ్యత కూడిన సేవలు అందించాలి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి





**మేడిపల్లి ,జులై 17,ప్రభ :**
వినియోగదారులకు నాణ్యతకు కూడిన సేవలు అందించాలని పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ జె. ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఏ జె ఫోటో గ్రాఫీ షాప్ యువత కోసం ఒక మంచి అవకాశంగా నిలుస్తుందని, పాణ్యం క్రియేటివిటీకి మంచి మార్గం వేయాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. ఫోటోగ్రఫీ షాప్ యజమాన్యం నీకి శుభాకాంక్షలు తెలియజేసారు.

## నిరుపేదలకు అండగా అన్నివేళలా అందుబాటులో ఉంటా ఎమ్మెల్యే తలసాని



**వెస్ట్ మారేడ్పల్లి,జులై 17,ప్రభ :**
సామాజికంగా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో తాను అన్ని సమయాలలో అందుబాటులో ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో అమీర్ పేట లోని బి జె ఆర్ నగర్ కు చెందిన ఉరాది లక్ష్మి కి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పత్రం (LOC) ని అందజేశారు. లక్ష్మి గత కొంతకాలంగా బ్రెయిన్ సంబంధిత ఆరోగ్య సమస్యతో బాధపడుతుంది. చికిత్స కు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆశ్రయించగా, ఆయన చొరవతో 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు కాగా ఆమె కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అమీర్పేట్ జనరల్ సెక్రెటరీ నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, బలరాం తదితరులు ఉన్నారు.



**కూకట్ పల్లి జులై 17,ప్రభ:**
లో మూసాపేట్ డివిజన్ లో పలు దేవాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రావణ్, అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

**జూలై 18...ఎస్వీ రంగారావు వర్ధంతి**
**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం.

ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు.ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం.

రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది.నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతననం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు.

ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు.నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు.నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. .వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు.విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది.రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు.రంగారావు యముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.


## మిర్యాలగూడ గౌట్ జూనియర్ కాలేజ్ ని సందర్శించిన ఇంటర్ బోర్డ్ జెఎస్ భీమ్ సింగ్, డిఐఈఓ దస్రు నాయక్



**మిర్యాలగూడ ,జులై 17,ప్రభ :**
గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గౌట్ జూనియర్ కాలేజ్ ని సందర్శించిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ మరియు డిఐఈవో దస్రు నాయక్ లు ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ వారికి విలువైన సూచనలు మరియు సిబ్బందికి మార్గదర్శకత్వం ఇచ్చారు సప్లమెంటరీ పాసైన విద్యార్థులను కాంటాక్ట్ చేయడం ద్వారా అడ్మిషన్లను మెరుగుపరుచుకోవాలని మరియు గత సంవత్సరాల డ్రాప్ అవుట్లపై కూడా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు విద్యాశాఖ కమిషనర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తి సౌకర్యాలను కల్పిస్తూ వాటికి అవసరమైన నిధులను గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున విడుదల చేసినట్లు తెలిపారు ఈ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ప్రతి విద్యార్థి కాలేజీకి క్రమం తప్పకుండా హాజరవుతూ ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధగా విని ఉన్నత విద్య ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు ప్రభుత్వం కాలేజీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాదని ఉచిత పాఠ్య పుస్తకాలను కూడా పంపిణీ చేసిందని అన్నారు ఈ సంవత్సరం ఆట పరికరాలకు రిపేరింగ్ లకు మౌలిక వసతుల కల్పనకు గ్రాంట్ లను విడుదల చేసిందని, విద్యార్థులు ప్రతి శనివారం ఆటలు ఆడుకోవడానికి ఆట వస్తువుల కూడా నిధులు జారి చేసిందని పేర్కొన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాల ఆన్లైన్ క్లాసులను ఉచితంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసిందని ఆయన తెలిపారు. అలాగే సుదీర్ఘ అనుభవం కలిగిన లెక్చరర్స్ అందుబాటులో ఉన్నారని అన్ని గ్రూపులకు లెక్చరర్స్ రిక్రూట్మెంట్ పూర్తిగా జరిగిందని ఆయన అన్నారు. లెక్చరర్స్ చేస్తున్న కృషికి ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు ఈనెల చివరి వరకు అడ్మిషన్ల సంఖ్య పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఇంకా లెక్చరర్స్ అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, లెక్చరర్స్ అజ్మీర్ రెడ్డి, జ్యోత్స్న కృష్ణకుమారి, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, టి అరిస్టాటిల్ మధు, నాగరాజు, వరలక్ష్మి, సల్మా, జె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

# 5 వేల మందిని తొలగిస్తున్నాం.. లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్–బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించింది.

# ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధర మళ్లీ లక్ష రూపాయలకు దగ్గర్లో ట్రేడ్ అవుతోంది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలు చేరువ అయింది. ఈ నేపథ్యంలో (జులై 17న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 99, 270కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 90, 990కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.500 వరకు తగ్గింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 99, 420కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 91, 140కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99, 270కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 90, 990కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు



తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 99, 270, రూ. 90, 990
విజయవాడలో రూ. 99, 270, రూ. 90, 990
ఢిల్లీలో రూ. 99, 420, రూ. 91, 140
ముంబైలో రూ. 99, 270, రూ. 90, 990
వడోదరలో రూ. 99, 320, రూ. 91, 040
కోల్‌కతాలో రూ. 99, 270, రూ. 90, 990
చెన్నైలో రూ. 99, 270, రూ. 90, 990
బెంగళూరులో రూ. 99, 270, రూ. 90, 990
కేరళలో రూ. 99, 270, రూ. 90, 990


పుణెలో రూ. 99, 270, రూ. 90, 990

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)**

హైదరాబాద్‌లో రూ. 1, 23, 900
విజయవాడలో రూ. 1, 23, 900
ఢిల్లీలో రూ. 1, 13, 900
చెన్నైలో రూ. 1, 23, 900
కోల్‌కతాలో రూ. 1, 13, 900
కేరళలో రూ. 1, 23, 900
ముంబైలో రూ. 1, 13, 900
బెంగళూరులో రూ. 1, 13, 900
వడోదరలో రూ. 1, 13, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 13, 900

# స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు..

భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్యం ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదుపర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మార్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి బుధవారం ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పోయి 82, 532 వద్ద కనిష్టానికి




చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యూ, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

## స్పోర్ట్స్

# కోచ్‌గా సెకండ్ ఇన్నింగ్స్.. దాదాతో పోటీపడుతున్న సాహా..!


భారత మాజీ క్రికెటర్ వృద్ధిమాన్ సాహా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. ఆరు నెలల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అతడు త్వరలోనే కోచ్‌గా అవతారం ఎత్తనున్నాడు. దేశవాళీలో, ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన సాహా బెంగాల్ అండర్ -23 జట్టుకు కోచ్‌గా సేవలందించనున్నాడు. ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా చెరగని ముద్రవేసిన అతడితో ఒప్పందం చేసుకునేందుకు బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ఆసక్తి కనబరుస్తోంది. అయితే.. బీసీసీఐ, క్యాబ్ మాజీ అధ్యక్షుడు, సౌరభ్ గంగూలీ నుంచి అతడికి పోటీ ఎదురవుతోంది.'అండర్ -23 జట్టుకు కొత్త కోచ్ కోసం వెతుకున్నాం. ఈ నేపథ్యంలోనే వచ్చే వారం క్యాబ్ అధికారులు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రస్తుతానికి కోచ్ పదవికి వృద్ధిమాన్ సాహా పేరు పరిశీలనలో ఉంది. అయితే.. సౌరభ్ గంగూలీ, పంకజ్ రాయ్‌లు కూడా రేసులో ఉన్నారు. ఈ ముగ్గురిలో కోచ్‌గా బాధ్యతలు చేపట్టేది ఎవరు? అనేది త్వరలోనే తెలియనుంది' అని క్యాబ్ సీనియర్ అధికారి తెలిపాడు. 40 టెస్టు మ్యాచ్‌లు, 9 వన్డేలు బ్యాటర్,




వికెట్ కీపర్ అయిన సాహా భారత జట్టు తరఫున 40 టెస్టు మ్యాచ్‌లు, 9 వన్డేలు ఆడాడు. 2021లో జట్టుకు దూరమైన సాహా ఆ తర్వాత ఐపీఎల్‌కే పరిమితం అయ్యాడు. గుజరాత్ టైటాన్స్ (Gujarat Titans) తరఫున విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడిన అతడిని 18వ సీజన్‌కు ముందు గుజరాత్ వదిలించుకుంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ లీగ్ దశలోనే నిష్క్రమించడంతో జనవరిలో ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడీ బెంగాల్ స్టార్.

# దూసుకొస్తున్నాడు మన బోల్ట్.. అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తాడా..!

క్రికెట్.. హాకీ.. బ్యాడ్మింటన్.. నీరజ్ చోప్రా రాకతో ఈమధ్య కాలంలో జావెలిన్ త్రోలో భారతదేశం పేరు విశ్వవేదికపై మార్మోగిపోతోంది. కానీ, అథ్లెటిక్స్‌లో మాత్రం ఆసియా క్రీడల వరకే మనోళ్ల విజయాలు పరిమితం అయ్యాయి. కరణం మల్లీశ్వరీ, పీటి ఉష.. అంజూ బీజార్జ్.. కుంజరాణి వంటి వారు దేశ ప్రతిష్టను పెంచినా.. ఆ తర్వాతి తరం వీళ్ల వారసత్వాన్ని అందిపుచ్చుకోలేకపోయింది. అవినాష్ సబ్లే, పరుల్ చౌదరీ, జ్యోతి ఎర్రాజీలు ఫర్వాలేదనిపిస్తున్నా ట్రాక్ అండ్ ఫీల్డ్ మీద చిరుతాల పరుగెత్తి పతకాలు కొల్లగొట్టే అథ్లెట్లు కరువయ్యారు. అయితే.. అనిమేశ్ కుజుర్ రూపంలో భారత్‌కు 'ఉసేన్ బోల్ట్' లాంటి పరుగుల వీరుడు దొరికాడు. బుల్లెట్



వేగంతో దౌడు తీస్తూ జాతీయ స్థాయిలో రికార్డులు బద్ధలు కొడుతున్న ఈ యువకెరటం.. టోక్యోలో జరుగబోయే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిక్స్ మీద గురి పెట్టాడు. ఈ పోటీలకు అర్హత సాధించాడంటే అనిమేశ్ చరిత్ర సృష్టించడం ఖాయం. ట్రాక్ మీద రాకెట్ వేగంతో దూసుకెళ్లే అనిమేశ్ కుజుర్‌ది ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల గ్రామం. ఆరడుగుల రెండు అంగుళాల పొడవుండే ఇతడు టీనేజ్ నుంచే తన స్పీడ్‌తో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈమధ్యే 100 మీటర్ల దూరాన్ని 10.18 సెకన్లలో చేరుకొని చరిత్ర సృష్టించాడు. తద్వారా గురిందెర్వీర్ (10.20 సెకన్లు) పేరిట ఉన్న జాతీయ రికార్డును బద్ధలు కొట్టి ది 'ఫాస్టెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అవతరించాడు అనిమేశ్.

# సాత్విక్ - చిరాగ్ జోడీకి షాక్.. రెండో రౌండ్‌లోనే లక్ష్య సేన్ ఓటమి



జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్లకు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా.. లక్ష్య సేన్, సాత్విక్ -చిరాగ్ ఆమెను అనుసరిస్తూ ఇంటిదారి పట్టారు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఎనిమిదో ర్యాంకర్ సేన్ తేలిపోయాడు. స్థానిక ఆటగాడు కొడాయ్ నరొకా చేతిలో 19-21, 11-21తో అనూహ్యంగా కంగుతిన్నాడు.బుల్స్‌లో ఫేవరెట్లుగా బరిలోకి దిగిన సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి ద్వయం తొలి రౌండ్‌లో అద్భుత విజయం సాధించింది. అయితే.. రెండో రౌండ్‌లో మాత్రం ఐదో సీడ్ జంట ధాటికి చేతులెత్తేసింది భారత జోడీ. గురువారం హోరాహోరీగా జరిగిన పోరులో లియాంగ్ వీ కెంగ్ వాంగ్ చాంగ్ (చైనా) జంటకు బదులివ్వలేకపోయింది చిరాగ్ ద్వయం.తొలి సెట్‌లో గట్టిగానే పోరాడినా..22-24తో వెనకబడింది. రెండో సెట్‌లో పుంజుకుంటారనుకుంటే బలహీనమైన డిఫెన్స్ కారణంగా 14-21తో దారుణ ఓటమి చవిచూసింది. ఈ పరాజయంతో చైనీస్ షట్లర్లు భారత స్టార్లపై తమ విజయాల ఆధిక్యాన్ని 7-2కు పెంచుకున్నారు.




# అనుపమ పరమేశ్వరన్ 'పరదా' నుంచి థీమ్ సాంగ్ విడుదల

మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'పరదా' . ఈ సినిమాకు సినిమా బండి , శుభం సినిమాల ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ దొంకాడ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' థీమ్ ఆఫ్ పరదా సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటకు వనమాలి సాహిత్యం అందించగా.. అనురాగ్ కులకర్ణి పాడాడు. గోపి సుందర్ సంగీతం అందించాడు.సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే సోషియో డ్రామా కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. మలయాళ నటి దర్శన.. సంగీత ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు.

# కవిన్ సరసన ప్రియాంక...



మూడు పదుల వెన్నెల సోన ప్రియాంక అరుల్ మోహన్ కు ఇంకా గ్రాండ్ విక్టరీ దొరకలేదు. అయితే... తమిళంలో ఆమె నటించిన 'డాక్టర్, డాన్ ' చిత్రాలు కొంతలో కొంత ఊరటను కలిగించాయి. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'ఓజీ' లో నటిస్తోంది ప్రియాంక అరుల్ మోహన్. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతున్న 'ఓజీ' పై అమ్మడు భారీ ఆశలే పెట్టుకుంది.తెలుగులోనూ ఇప్పటికే నటిగా తన సత్తా చాటడానికి శతవిధాలా ప్రయత్నించింది. నానిస్ 'గ్యాంగ్ లీడర్'తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ప్రియాంక... ఆ తర్వాత శర్వానంద్ సరసన 'శ్రీకారం'లో నటించింది. ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయితే 'గ్యాంగ్ లీడర్'లో ఆమె చేసిన పాత్ర మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. అందుకే మరోసారి నాని సరసన 'సరిపోదా శనివారం' లో ఛాన్స్ దక్కించుకుంది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ బరిలో మిస్ ఫైర్ అయింది.ఇదిలా ఉంటే... ప్రియాంక అరుల్ మోహన్ కు ఇప్పుడో కొత్త ప్రాజెక్ట్ లభించింది. హీరో కవిన్ తొమ్మిదో చిత్రంలో ఆమె హీరోయిన్ గా నటించబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. కెన్ రాయ్ సన్ దర్శకత్వం వహించే ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కబోతోంది. థింక్ స్టూడియోస్ సంస్థ ఈ రొమాంటిక్ కామెడీ మూవీని ప్రొడ్యూస్ చేబోతోంది. 'కొత్త ప్రయాణం... కొత్త సినిమా' అంటూ వీరు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. కవిన్ సరసన ప్రియాంక తొలిసారి నటిస్తోంది. మరి సెప్టెంబర్ 25న రాబోతున్న 'ఓజీ'తో ప్రియాంక స్టార్ హీరోయిన్ కేటగిరిలోకి చేరిపోతుందేమో చూడాలి.

# రంగుల్లో వెన్నెలలా.. కలర్‌ఫుల్ డ్రెస్‌లో అదిరిపోయిన కీర్తి!



బ్యూటీ కీర్తి సురేష్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రామ్ పోతినేని నేను శైలజా సినిమాతో ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అనతికాలంలోనే ఈ ముద్దుగుమ్మ స్టార్ నటిగా తన సత్తా చాటుకుంది. వరసగా స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది.ఈ బ్యూటీ తెలుగులో అగ్రహీరోలందరి సినిమాల్లో నటించి మంచి ఫేమ్ సంపాదించుకున్న విషయ తెలిసిందే. ఇక ప్రస్తుతం ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గడంతో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ చెక్కేసి, అక్కడ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. బేబీజాన్ సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించిన ఈ బ్యూటీ, బాలీవుడ్ లోనే మరో ప్రాజెక్ట్ కూడా సైన్ చేసినట్లు తెలుస్తుంది.ఇక ఇదిలా ఉంటే ఈ బ్యూటీ తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోని థట్టిల్ ను డిసెంబర్ 12,2024లో బంధుమిత్రుల సమక్షంలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఇక పెళ్లి తర్వాత ఈ బ్యూటీ గ్లామర్ మరింత పెంచిందనే చెప్పాలి. ఎందుకంటే ఈ మధ్య ఈ అమ్మడు తన అంద చందాలతో సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తుంది.తాజాగా ఈ బ్యూటీ మల్టీ కలర్ ఫ్రాక్‌లో తన అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫొటోల్లో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అయిపోవాల్సిందే. అంతలా తన అంద చందాలతో మాయ చేస్తుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఈ అమ్మడు తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అయితే ఈ బ్యూటీ ధరించిన ఫ్రాక్ వివిధ రంగులతో ఉండటంతో, ఈ ఫొటోస్ చూసిన ఈ బ్యూటీ అభిమానులు ఏంటీ కీర్తి.. ఈ అతుకుల డ్రెస్ ఎక్కడ కుట్టించావు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంకొందరేమో, పాత సినిమా ట్రెండ్ గుర్తు చేశావంటూ కీర్తిని పొగిడేస్తున్నారు.

# అందరూ సర్‌ప్రైజ్ అవుతారు!

'యానిమల్' సినిమాతో దేశవ్యాప్తంగా యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది త్రిప్తి దిమ్రి. . ప్రభాస్-సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' చిత్రం నుంచి దీపికా పదుకోన్ తప్పుకోవడంతో ఆమె స్థానంలో త్రిప్తి దిమ్రిని నాయికగా ఎంపిక చేశారు. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ తాను నటిస్తున్న సినిమాల విశేషాలను వెల్లడించింది."స్పిరిట్' సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. బలమైన భావోద్వేగాలు కలబోసిన కథ ఇది. ఈ సినిమాలోని ఎలిమెంట్స్ అందరిని సర్‌ప్రైజ్ చేస్తాయి. నా కెరీర్‌లో మరో ఉత్తమ చిత్రంగా మిగిలిపోతుందనే నమ్మకం ఉంది. విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. అదొక అద్భుతమైన కథ. కెరీర్ ఆరంభంలోనే ప్రతిభావంతులైన దర్శకులతో పనిచేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా' అని చెప్పింది.



# నువ్వుంటే చాలే' అంటున్న రామ్ పోతినేని!




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పీ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆంధ్ర కింగ్' చిత్రంపై భారీగా అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. దీంతో తాజాగా చిత్ర బృందం సినిమాలోని మొదటి సింగిల్ 'నువ్వుంటే చాలే' ప్రోమోను విడుదల చేసింది. ఈ పాట యొక్క పూర్తి వెర్షన్‌ను జులై 18న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రామ్ లిరిక్స్ అందించిన ఈ పాటకు వివేక్ మార్విన్ సంగీతం అందిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ పాడాడు.రామ్ ఒక సూపర్ స్టార్‌కి డై-హార్డ్ అభిమానిగా కనిపించబోతున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ముఖ్య పాత్రలో నటిస్తుండగా, భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తుంది. రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ఇతర ప్రముఖ నటీనటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది.

Edited, printed and owned by **BHIROJU KISHORE CHARY,**printed at **SHIVA KESHAVA PRINTERS** ,FLAT NO .30, BLOCK NO.8, RAJEEVHEELS JAGATH-GIRIGUTTA QUTHBULLAPUR, MEDCHAL,(MALKAJGIRI)editor BHIROJU KISHORE CHARY,RNI Regn No TELTEL 2021/81472